

**పవర్ ఉమెన్**

టైమ్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పవర్ ఉమెన్ అవార్డుల వేడుకలో తెలంగాణ ఐఎఎస్ స్మితా సభర్వాల్ పాల్గొన్నారు. ఈ ఫొటోలను తన సోషల్ మీడియా ఎకౌంట్స్ లో పోస్ట్ చేశారు.



**దీపిక నయా ట్రెండ్** 5లో..

FLASH EDITION
WWW. AMMADAILY.COM
EVENING 5PM
AMMA NEWS
డిజిటల్
శనివారం
27 ఏప్రిల్ 2024

# ఒకటే లెక్క 14 పక్కా

## రేవంత్ స్లోగన్.. ప్రచారంలో ధనాధన్

### తూటాల్లాంటి మాటలు.. ప్రత్యర్థులకు సవాళ్లు

### సీపీఎంతో దోస్తీ ఫిక్స్

### సీఎంతో నేతల భేటీ

2లో..

మాటకు మాట.. విమర్శకు ప్రతివిమర్శ.. ఎత్తుకు పైఎత్తులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దూసుకెళు తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కనీసం 14 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ అభ్యర్థుల కోసం ప్రచారం చేయడమే కాకుండా బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడం లో రేవంత్ రెడ్డి సక్సెస్ అవుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అమ్మన్యూస్, హైదరాబాద్





## బీజేపీ అభ్యర్థి నామినేషన్‌పై రగడ

భగ్గుమన్న కాంగ్రెస్

నామినేషన్ తప్పులపై ఫిర్యాదు

2లో..



## చేవెళ్ల ప్రజలంతా బీజేపీ వెంటే...

కొండా సంగీతా రెడ్డి

2లో..



## మీతో నడుస్తా.. అండగా నిలుస్తా..

ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

5లో..

## ట్విట్టర్‌లోకి కేసీఆర్

పార్టీని మాత్రమే ఫాలో అవుతున్న అధినేత

@kcrbrspresident పేరుతో ఖాతా

బస్సు యాత్ర, కరెంట్ సమస్యపై వరుస ట్వీట్లు

కేసీఆర్ ట్విట్టర్‌లోకి రావడంపై అభిమానుల హర్షం

4లో..



## లోక్‌సభ బరిలో 'సూపర్ సిక్స్'

మూడు పార్టీల నుంచి ఆరుగురుకి టికెట్లు..

మహిళా నేతల్లో ఈసారి గెలుపెవరిదో

3లో..






అమ్మ DAILY

2

శనివారం 27. 04. 2024 హైదరాబాద్

www. AMMADAILY.COM

ELECTION SPECIAL

# ఒకటే లెక్క.. 14 పక్కా



**అమ్మన్యూస్, హైదరాబాద్):** మాటకు మాట.. విమర్శకు ప్రతివిమర్శ.. ఎత్తుకు పైఎత్తులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దూసుకెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కనీసం 14 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ అభ్యర్థుల కోసం ప్రచారం చేయడమే కాకుండా బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అవుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. మాజీ మంత్రి హరీశ్‌రావు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. వాటిని ముఖ్యమంత్రి కూడా ధీటుగా సమాధానం ఇస్తున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

### సవాళ్లు సైతం స్వీకరిస్తూ..

ప్రత్యర్థులు విసిరే సవాళ్లను కూడా ముఖ్యమంత్రి స్వీకరిస్తుండడం గమనార్హం. ఉదాహరణకు, ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తామని ఇటీవల సీఎం చేసిన ప్రకటన క్రమంలో.. ఆలోగా రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సవాలు చేశారు. ఆ సవాలును స్వీకరించిన రేవంత్ రెడ్డి.. రాజీనామా పత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. మరోవైపు, బీజేపీపై కూడా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ దాడికి వెనుకాడడం లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలను సైతం తీవ్రంగా విమర్శిస్తున్నారు.

### రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ..

ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని సిద్దిపేటలో అమిత్ షా చేసిన ప్రకటనను సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా తిప్పికొట్టారు. బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించి.. ఆ పార్టీని ఇరుకున పెట్టారు. అంతేకాకుండా, బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని అభివర్ణించడమే కాకుండా ఈస్ట్ ఇండియా కంపెనీ తరహాలో దోచుకోడానికి బీజేపీ కీలక నేతలు వస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో పదేళ్ల బీజేపీ పాలనలో తప్పిదాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలు, తెలంగాణకు ఏమి చేయకపోవడాన్ని ఎత్తిచూపుతూ బీజేపీపై చార్జిషీటు కూడా విడుదల చేశారు. మరోవైపు సొంత పార్టీ నేతల్లో ఉత్సాహాన్ని ఉరకలెత్తిస్తున్నారు. జోష్‌ను నింపుతున్నారు.

# బీజేపీ అభ్యర్థి నామినేషన్‌పై రగడ

**కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నిరసన** | **నామినేషన్ తిరస్కరించాలని కంది శ్రీనివాసరెడ్డి డిమాండ్** | **ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు**



**అమ్మ న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:** ఎన్నికల కమిషన్ నియామవళికి అనుగుణంగా బీజేపీ అభ్యర్థి గొడెం నగేష్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయలేదని, వెంటనే ఆయన నామినేషన్‌ను తిరస్కరించాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గొడెం నగేష్ తన కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను పొందుపర్చలేదని ఆరోపించారు. ఆ ఖాళీని పూరించకుండా వదిలేశారని అన్నారు. ఎన్నికల అధికారులు స్పందించి వెంటనే ఆయన నామపత్రాలను తిరస్కరించాలంటూ డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఏ రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉండకూడదని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే తమ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని, అవసరమైతే ఈ విషయంలో న్యాయ పోరాటం చేయడానికి సైతం సిద్ధమని స్పష్టం చేశారు. దీనిపై జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తక్షణమే స్పందించాలంటూ విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. బీజేపీ అభ్యర్థి నామపత్రం దాఖలుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం అంటూ ఆరోపించారు. న్యాయం కోసం ప్రజా కోర్టులో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడే గజేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు, జైనథ్ జడ్పీటీసీలు గోక వెంకట్‌రెడ్డి, అరుంధతి వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రజలంతా కొండా వెంటే



## కొండా సంగీతా రెడ్డి

**అమ్మన్యూస్, హైదరాబాద్ :** సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని ప్రజలంతా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉన్నారని ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హెూటల్ నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీతా రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడన్నారు. చేవెళ్ల ప్రాంతంలోని ప్రజలంతా తమ తమ పార్టీలను పక్కన పెట్టి వ్యక్తిగతంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతునిస్తున్నారని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికలో అర్బన్ ప్రాంత ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొనాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, ఐటీ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**దేశమంతా మోడీ గాలి...**
**తెలంగాణలోనూ వీస్తోంది : విశ్వేశ్వర్ రెడ్డి**

అమ్మన్యూస్, హైదరాబాద్ : దేశమంతా మోడీ గాలి వీస్తోందని, తెలంగాణలోనూ ఆ వేవ్ కనిపిస్తుందన్నారు బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ఉదయం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ పరిధిలోని వేర్టెక్స్ ప్రైడ్, వశిష్ట అపార్ట్ మెంట్, కావ్య గ్రీన్ అపార్ట్ మెంట్, వేర్టెక్స్ ప్రెసెంట్, వేర్ టెక్స్ కళ్యాణ్ రెసిడెన్సి, ఎస్సార్ రెసిడెన్సి, జలవాయు విహార్ కమ్యూనిటీ హాల్ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోనూ బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచు కోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీని కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో న్యాయబద్ధంగా ఎదుర్కోలేకపోతుందని విమర్శించారు. ఆ పార్టీ ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీకే ముస్లిం వర్గాల ఓట్లు అధికంగా పోలవుతాయని కొండా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పచ్చి మతతత్వ పార్టీ అని ఆయన విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లను అమలు చేస్తుందని దాని ద్వారా ఓబీసీలకు నష్టం జరుగుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ముస్లిం, మైనార్టీ వర్గాల్లోని విద్యావంతులు, మహిళలు భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలుపుతున్నారని ఆయన చెప్పారు. మక్కా, జెరుసలెం ప్రాంతాలను సందర్శించే వారికి రాయితీలు కల్పించిన కాంగ్రెస్ పార్టీ.. హిందూ దేవాలయాలను సందర్శించే వారికి ఎందుకు రాయితీలు ఇవ్వదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మనదేశంలోని ఒక్కో మతానికి ఒక్కో చట్టం ఉందని ప్రపంచంలో మరెక్కడా కూడా ఇలాంటి పరిస్థితి లేదని ఆయన చెప్పారు. అందుకోసమే భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కామన్ సివిల్ కోడ్ తేవాలంటున్నారన్నారు. యూపీఏ హయాంలో నష్టపోయిన ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మోదీ ఆర్థిక విధానాల కారణంగా ఇవాళ లాభాల్లో నడుస్తున్నాయని తెలిపారు. 13న జరగనున్న పోలింగ్ లో పాల్గొని తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, హరిబాబు, రాజు, పలువురు కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికల సునామీ

## కండువాలు కప్పి పార్టీ లోకి స్వాగతించిన కంది శ్రీనివాసరెడ్డి

**అమ్మ న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:** పార్లమెంట్ పరిధిలోని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చేరికల సునామీ కొనసాగుతోంది. అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు ముమ్మరంగా జరుగుతున్నాయి. పట్టణంలోని ప్రజాసేవా భవన్ క్యాంపు కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జైనథ్ మండలం మేడిగూడకు చెందిన జైనథ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ క్యాతం శివ ప్రసాద్ రెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే బీఆర్ఎస్ మైనార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పర్వినా సుల్తానా సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జైనథ్ మండలంలోని ఆయా గ్రామాలతోపాటు పట్టణంలోని వివిధ వార్డుల నుండి పెద్దసంఖ్యలో కాంగ్రెస్‌లో చేరగా వారందరికీ కంది శ్రీనివాసరెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. రానున్న పార్లమెంట్‌తోపాటు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించేందుకు అందరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, తలమడుగు, జైనథ్ జడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి , అరుంధతి వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ, కౌన్సిలర్ దర్శనాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, బాయిన్‌వార్ గంగారెడ్డి, కిజర్‌పాషా, బండి దేవిదాస్‌చారి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఆత్రం సుగుణ ను గెలిపించండి: అడ్డి భోజారెడ్డి



**అమ్మ న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్ :** ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల పోటీలో ఉన్న బీజేపీ , బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు గొడం నగేష్, ఆత్రంసక్కు గతంలో అధికార పార్టీలో ప్రజాప్రతినిధులుగా ఉండి కూడా ప్రజలకు ఏమీ చేయలేదని డీసీసీబీ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్డి భోజారెడ్డి అన్నారు. మళ్లీ ఇప్పుడు గెలిపిస్తే ఏదో చేస్తామంటూ నమ్మబలుకుతున్న వారి మాటలు నమ్మి ఓటేయ వద్దని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రజలకు సూచించారు. బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడితే రుణమాఫీ అంటారని మొన్నటిదాకా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ ప్రజలకు ఏం చేసిందంటూ ప్రశ్నించారు. అటు పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఈ రెండు పార్టీల అభ్యర్థులకు ఓట్లు వెయ్యవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఒక పేదింటి ఆడబిడ్డకు అకాశమిచ్చిందని ఆమెను గెలిపించి పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు . కాంగ్రెస్ చెప్పింది చేస్తుందని తమ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అందుకే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ కే ఓటేయాలని ఆయన మీడియా ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి – వెంకట్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ కొండ గంగాధర్,పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్,కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్,దర్శనాల లక్ష్మణ్,సాయి ప్రణయ్,జాఫర్ అహ్మద్,నాయకులు పోరెడ్డి కిషన్,యెల్టీ వెంకట్ రెడ్డి,కందుల సుకేందర్,ఖయ్యుమ్,ఓరగంటి అఖిల్,దర్శనాల అశోక్,అఖిమ్,ఆన్సర్ పటేల్, పోతారాజు సంతోష్, ఉగ్గె సంతోష్,మహిళా నాయకురాలు ప్రేమిల, సోనియా, అఫ్రోజ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




అమ్మ DAILY
3
శనివారం
27. 04. 2024
హైదరాబాద్
www. AMMADAILY.COM

ELECTION SPECIAL

# రాగిడిదే గెలుపు

## మల్కాజ్‌గిరికి ఈటల రాజేందర్ ఏం చేసిండు?

**దేవుని పేరు చెప్తే ఓట్లు పడవు.. అభివృద్ధి చేస్తే పడతాయి**

**రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో మల్లారెడ్డి**



**అమ్మన్యూస్, మల్కాజ్‌గిరి:** బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే అని మాజీ మంత్రి మల్లారెడ్డి విమర్శించారు. రెండు జాతీయ పార్టీలు ప్రజలను మోసం చేశాయని, వారిని ప్రజలు నమ్మరని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ మేడ్చల్ నియోజకవర్గ పరిధి నాగారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ రెట్రో హొటల్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. పార్టీ గెలుపు కోసం అందరూ సమన్వయంతో పని చేయాలని రాగిడి లక్ష్మారెడ్డి కోరారు. తదనంతరం బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు రాగిడి తెలిపారు. మల్కాజ్‌గిరికి ఈటల ఏం చేసిండని ప్రశ్నించారు. బీజేపీకి క్యాడర్ లేదని, లీడర్ లేదు తను స్థానికుడు కాదన్నారు. దేవుని పేరు చెప్తే ఓట్లు పడవు.. అభివృద్ధి చేస్తే ఓట్లు పడతాయని చెప్పారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని చెప్పారు. నిన్న ఒక పెళ్లిలో మంచితనంతో పలకరించిన పాత మిత్రుడు అని ఈటలను స్పోర్టివ్‌గా అన్నాను, దానిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇక్కడ గెలిచేది లక్ష్మారెడ్డినని, మల్కాజ్‌గిరిలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బంగారం లాంటి మనిషి లక్ష్మారెడ్డిని మేమంతా బాధ్యత తీసుకొని, కంకణం కట్టుకొని గెలిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎవరూ నమ్మరని, మన బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పెరిగిందని అన్నారు. లీడర్ పోతే క్యాడర్ పోలేదని, పార్టీ బలంగా ఉందని మల్లారెడ్డి అన్నారు. అంతకుముందు కీసరలో బీఆర్ఎస్ పార్టీ జెండాను రాగిడి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2001 ఏప్రిల్ 27వ తారీఖున జలదృశ్యంలో కొద్దిమంది వ్యక్తులతో ఉద్యమ నేత తెలంగాణ బాపు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించడం



జరిగిందన్నారు. పార్టీని స్థాపించిన తొలి రోజుల్లో సమైక్యాంధ్ర వలస పాలకులు, తెలంగాణ ద్రోహులు కేసీఆర్‌ను ఎన్నో ఇబ్బందులు పెట్టారని తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కష్టపడి సబ్బండ వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చి చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణను సాధించడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని సాధించే క్రమంలో ఎందరో అమరులయ్యారని, అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చి అన్ని వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన మహెూన్నత వ్యక్తి కేసీఆర్ అని గుర్తు చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 10 నుండి 12 స్థానాలను గెలవబోతుందని ధీమాను వ్యక్తం చేశారు.

# గెలుపే లక్ష్యంగా కాసాని ప్రచార వ్యూహం

## ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం



**అమ్మన్యూస్, చేవెళ్ల:** త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ దూసుకెళు_న్నారు. ప్రత్యర్థుల కంటే భిన్నంగా ప్రజల్లోకి వెళు_తున్నారు. ఇక ఎన్నికలకు సమయం మరింత దగ్గర పడుతుడడంతో ప్రచారాన్ని మరింత ఉధృం చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం చేవెళ్ల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచార షెడ్యూల్ సిద్ధం చేయడంతోపాటు అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి సబితా ఇంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, యువ నాయకులు కాసాని వీరేష్, ఆనాధ్ మెటుకు, పైలట్ రోహిత్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ, నాయకులు పాల్గొన్నారు.

# బిసిలకు బిజెపితోనే న్యాయం



## బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్

**(అమ్మన్యూస్, ఖమ్మం):** బిసిలకు బిజెపి తోనే న్యాయం జరుగుతుందని ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. ఖమ్మం పట్టణంలోని ఎన్ బి గార్డెన్స్‌లో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు టేకుమట్ల వీరు గౌడ్ ఆధ్వర్యంలో ఓ. బి. సి సామాజిక సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లోక్ సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఈ సమావేశంలో మాట్లాడుతూఎప్పుడైనా ఎన్నడైనా బీసీ లకు న్యాయం చేసేది- చేస్తున్నది కేవలం భారతీయ జనతా పార్టీ అని ప్రజలందరూ ఆలోచించాలన్నారు.రామ మందిరం నిర్మాణాన్ని ఒక మతం పరంగా కొందరు చూస్తున్నారు కానీ అది దేశంలో రామ రాజ్యానికి మార్గం అని ప్రజలు గమనించాలన్నారు.ఎక్కడైనా వంద ఓట్లు ఉన్నాయంటే దాంట్లో నలభై ఓట్లు మన బీసీ ప్రజలవే అని తెలిపారు. భారత దేశ ప్రధానమంత్రి ఒక బీసీ అని , రేపు మీరు వేసే ఓట్లు ఒక ప్రధానమంత్రి ని నిర్ణయించే ఓట్లని అన్నారు.మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తా అని ధైర్యంగా చెప్పిన పార్టీ బీజేపీ అని , రానున్న పార్లమెంట్ ఎన్నికల యుద్ధంలో మీరు నాకు మద్దతుగా ఉంటే వచ్చే అయిదు సంవత్సరాలు మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు.

# లోక్‌సభ బరిలో 'సూపర్ సిక్స్'

## మూడు పార్టీల నుంచి ఆరు మందికి టికెట్లు.. ఇప్పటివరకు అడుగుపెట్టింది ఇద్దరే

### మహిళా నేతల్లో ఈసారి గెలుపెవరిదో





**అమ్మన్యూస్, హైదరాబాద్:** ఈ లోక్‌సభ ఎన్నికలకు రాష్ట్రంలోని 17 స్థానాలకు అన్ని పార్టీల నుంచి 6 మంది మహిళా అభ్యర్థులను బరిలోకి దింపాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచి పార్లమెంట్ గడప తొక్కింది ఇద్దరే. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఆ తర్వాత 2019లో తెలంగాణ నుంచి ఒక్కో మహిళ మాత్రమే ఎంపీగా విజయం సాధించారు. 2014లో నిజామాబాద్ నుంచి కల్వకుంట్ల కవిత (బీఆర్ఎస్) గెలుపొందారు. 2019లో అదే స్థానం నుంచి బరిలోకి దిగి పరాజయం పాలయ్యారు. ఆ ఎన్నికల్లో గెలిచిన ఏకైక మహిళా ఎంపీ మాలోత్ కవిత. మహబూబాబాద్ నుంచి గులాబీ పార్టీ అభ్యర్థిగా ఆమె విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ముగ్గురు మహిళలకు టికెట్లు ఇవ్వగా.. బీజేపీ రెండు, బీఆర్ఎస్ ఒక్క టికెట్ ఇచ్చింది. ఇక టికెట్లు పొంది, బరిలో నిలిచిన వారిలో బీజేపీ నుంచి కొంపెల్ల మాధవీలత, డీకే అరుణ ఉన్నారు. వీరిలో ఒకరు మహబూబ్ నగర్ నుంచి పోటీ చేస్తే, మరొకరు ఎంఐఎం అధినేత అక్బరుద్దీన్ ఓవైసీకి పోటీగా హైదరాబాద్ లోక్ సభ బరిలో నిలిచారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరుపున ఆదిలాబాద్ నుంచి ఆత్రం సుగుణ పోటీ చేస్తున్నారు. వరంగల్ లోక్ సభ స్థానం నుంచి తెలంగాణ మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కూతురు, కడియం కావ్య బరిలో నిలిచారు. మల్కాజ్ గిరి నుంచి పట్నం సునీత పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ తరఫున మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత బరిలో నిలిచారు. మిగిలిన స్థానాల్లో ప్రధాన పార్టీల నుంచి పురుషులే బరిలో ఉన్నారు. ఇక ఇప్పుడు మూడు పార్టీల నుంచి ఆరుగురు అభ్యర్థులను బరిలో ఉంచగా.. ఎంతమంది పార్లమెంట్ గడప తొక్కుతారో సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# మీతో నడుస్తా.. అండగా నిలుస్తా..





### ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

### తెల్లవారుజామునుంచే వాకర్లను పలకరిస్తూ ప్రచారం..

### అక్కా, అన్నా అంటూ ఆప్యాయత.. ఆత్మీయత

**(అమ్మన్యూస్, ఖమ్మం):** అప్పుడే తెలవారు తోంది.. మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులో అడుగులేస్తూ.. క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి.. ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘు రాంరెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి .. ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.

**ప్రజాసేవ కోసమే పోటీ చేస్తున్నా..**

ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.







# కేసీఆర్‌కు షాక్



మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మహబూబ్ నగర్ పర్యటన ముగించుకున్న తరువాతి రోజే బిఆర్ఎస్ కర్యకర్తలు పార్టీ అధినేతకు భారీ షాక్ ఇచ్చారు. ఈ రోజు 200 మంది బిఆర్ఎస్ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు, కౌన్సిలర్ పాపారాయుడు మరియు మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు మల్లు నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 35 వార్డు, 17 వ వార్డు , గ్రామీణ మండలం పరిధిలోని బొక్కలోనిపల్లి, తెలుగు గూడేం, ఒబులాయి పల్లి తాండ, రాంచంద్రపూర్, ధర్మాపూర్ గ్రామాలు నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులకు కార్యకర్తలకు ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం కలిసి వస్తున్న మీ అందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామని, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజలకు భరోసా కల్పించేందుకు పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కౌన్సిలర్ మోయిన్ అలి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జాజిమొగ్గ నర్సింహులు, పాపారాయుడు, మల్లు నరసింహారెడ్డి ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సోషల్ మీడియాలోకి కేసీఆర్

- ఎక్స్ ఖాతా ఓపెన్ చేసిన గులాబీ దళపతి
- ఎక్స్‌లో జాయిన్ అయినట్లు తెలిపిన హిమాన్షు
- ముగ్గురినే ఫాలో.. హరీష్, కవితలను నో ఫాలో



**అమ్మన్యూస్, హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎట్టకేలకు ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్‌ను తెరిచారు. ఈ సందర్భంగా ఆ విషయాన్ని ఆయన మనవడు హిమాన్షు వెల్లడించాడు. అయితే సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండే అంశాలపై ఎప్పుడూ అప్‌డేట్‌గా ఉండే గులాబీ దళపతి కేసీఆర్‌కు సోషల్ మీడియాలో వ్యక్తిగత ఆకౌంట్ ఏర్పాటు చేసుకోకపోవడం ఆశ్చర్యకరం. ప్రపంచంలో సోషల్ మీడియా పాత్ర తెలియనిది కాదు. సోషల్ మీడియాను బేస్ చేసుకుని పాపులర్ అయినవారు ఎందరో ఉన్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వ్యక్తిగత ఖాతాలు మన దేశంలోని ముఖ్యమంత్రులందరికీ ఉన్నాయి. కానీ మొదటి నుంచీ కేసీఆర్‌కు సోషల్ మీడియాలో ఏ వ్యతిగత అకౌంట్ లేదు. ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వేటిలోనూ ఆయనకు అఫీషియల్ ఆకౌంట్ వాడేవారు కాదు. బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలు కేటీఆర్, హరీష్‌రావు, కవితలు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండేవారు. ఇక ఈ క్రమంలోనే కేసీఆర్ కూడా ట్విట్టర్ (ఎక్స్)లోకి అడుగుపెట్టారు. కేసీఆర్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ (@%KCRBRSpresident%) అనే పేరుతో వ్యక్తిగత అకౌంట్ ఓపెన్ చేశారు. ఆయన కేటీఆర్, సంతోష్, హిమాన్షులను మాత్రమే ఫాలో అవుతున్నారు. హరీష్ రావు, కవితను కానీ ఫాలో అవ్వడం లేదు. మరి మొదటి నుంచీ కేసీఆర్ సోషల్ మీడియాలో దూరంగా ఉండగా.. ఇప్పుడు ఏ విధంగా స్పందిస్తారని పలువురు చర్చించుకుంటున్నారు.

## కేసీఆర్‌ను ఎవరూ దేఖే పరిస్థితి లేదు

- గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య పోటీ
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ఓటమి ఖాయమైంది
- నన్ను ఓడించేందుకు ఆ పార్టీలు కుట్ర చేస్తున్నాయి
- బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్



**అమ్మన్యూస్, కరీంనగర్:** కాంగ్రెస్‌లో ప్రధాని అభ్యర్థి ఎవరు? అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ఉపయోగం లేదన్నారు. శనివారం ఉదయం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో బండి సంజయ్ మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పలువురితో మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ స్థానానికి ఫైటర్‌కు.. చీటర్స్‌కు మధ్య పోటీ జరగనుందన్నారు. గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య జరుగుతున్న పోటీ అని ఎటువైపు ఉంటారో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. ఎన్నికలు వచ్చినప్పుడు చుట్టపు చూపుగా వచ్చిపోయే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజల కోసం నిత్యం పోరాడే గళానికి మధ్య జరుగుతున్న పోటీలో ఎటువైపు ఉంటారో ఆలోచించుకోవాలన్నారు. బీజేపీ సొంతంగా 370, ఎన్డీఏ కూటమితో కలిసి 400కు పైగా స్థానాలతో మళ్లీ మోడీ హ్యాట్రిక్ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. తనకు ఓటేసి గెలిపిస్తే దాదాపు రూ.12 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చానని, స్వయంగా ప్రధాని చేతుల మీదుగా జాతీయ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టి అనేక అభివృద్ధి పనులు చేశానన్నారు.

### ఇండియా కూటమి కెప్టెన్ ఎవరో చెప్పే దమ్ముందా?

గత పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోయినా మోడీ సహకారంతో వేల కోట్లను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటమి ఖాయమైందని అందుకే ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఒక్కటై నన్ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. మోడీ పట్ల అసభ్య పదజాలంతో విమర్శలు చేస్తుండటాన్ని కరీంనగర్ సమాజం గుర్తించాలని కోరుతున్నానని వారిద్దరూ ఎన్నడూ ప్రజలను పట్టించుకోలేదన్నారు. ప్రజా సంగ్రామ యాత్రతో 1600 కి. మీలపైగా పాదయాత్ర చేసి ప్రభుత్వ మెడలు వంచానని కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వందల కోట్లు ఖర్చు పెట్టి గెలవాలని చూస్తున్నానన్నారు. అందుకే కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని, ఇగ కేసీఆర్‌ను ఎవరూ దేఖే పరిస్థితి కూడా లేదన్నారు.



**ముఖ్యమంత్రితో భేటీ అయిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు, వీరయ్య, సీఎం ముఖ్య సలహాదారు వేం. నరేందర్ రెడ్డి**

## 'భళా... బాలకా'

### షాద్ నగర్ అగ్ని ప్రమాదంపై స్పందించిన సీఎం

### కార్మికులను కపాడిన సాయిచరణ్‌కు అభినందనలు



**అమ్మన్యూస్, హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లోని ఫార్మా కంపెనీలో జరిగిన అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని అలైన్ ఫార్మసీ కంపెనీలో ప్రమదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎటువెళ్లలేక సుమారు 50 మంది వరకు లోపలే చిక్కుకుపోయారు. అగ్ని ప్రమాద సమయంలో ఓ బాలుడు ధైర్య సాహసాలు ప్రదర్శించాడు. ప్రమాదాన్ని ముందుగా గుర్తించిన బాలుడు 17 ఏళ్ళ సాయిచరణ్. కంపెనీ మంటల్లో చిక్కుకున్న బాధితులను 50 మందిని కాపాడాడు. ధైర్య సాహసాలను ప్రదర్శించి అందులో చిక్కుకున్న కార్మికులను కాపాడిన విద్యార్థి సాయి చరణ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. యువకుడి తెగింపు, ప్రదర్శించిన ధైర్య సాహసాలు యువకులకు స్ఫూర్తిగా నిలుస్తాయని సీఎం కొనియాడారు.

# పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా చాందిని చౌదరి

థానాయిక చాందిని చౌదరి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'యేవమ్'. వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రకాష్ దంతులూరి దర్శకుడు. ఈ చిత్రంలో చాందిని చౌదరి నటిస్తున్న పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. మహిళా సాధికారికతను చాటి చెప్పే విధంగా ఆమె పాత్ర చిత్రంలో కనిపించనుంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ 'ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కనిపించినట్లుగా చాందిని చౌదరి పాత్ర 'ఆడపిల్లని అయితే ఏంటంటా? ' అనే విధంగా, నేటి మహిళా సాధికారితను, ధైర్యాన్ని రిప్రంజెట్ చేసే విధంగా వుంటుంది. ఈ చిత్రంలో చాందిని చౌదరి నటన ఎంతో హైలైట్‌గా వుంటుంది అని పేర్కొన్నారు.



# DEEPIKA



## ఇదే ట్రెండు

### మోర్ గ్లామర్

ఒక్క సినిమాలో ఇద్దరు, ముగ్గురు ముద్దుగుమ్మలు

హారర్ కమ్ కామెడీ నేపథ్యంలో రానున్న 'బాక్' సినిమాలో రాశీ ఖన్నా, మిల్క్ బ్యూటీ తమన్నా కలిసి నటించనున్నారు. మే 3న ఈ చిత్రం విడుదల కానుంది.రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఏడీ'లో బాలీవుడ్ భామలైన దిశా పటానీ, దీపికా పదుకొణె కలిసి తెర పంచుకుంటున్నారు. తెలుగులో దీపికా పదుకొణె నటిస్తున్న తొలి చిత్రం ఇదే. నిఖిల్ హీరోగా, భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న పీరియాడికల్ యాక్షన్ చిత్రం 'స్వయంభూ'. ఇందులో సంయుక్త మీనన్, నభా నటేశ్ కలిసి కనిపించనున్నారు.